# మోనోయాక్షన్

మనిషికి వినోదం తప్పకుండాకావాలి జంతువులకు ఆట నేర్పి వినోదింపేవారు తోలుబొమ్మలాగా వీధి భాగవతం భరత నాట్యం మోహిని ఆత్తం, కురవంజి నృత్యం, కుట్టుప నృత్యం, భామాకలాపం, గొల్లకలాపం హరికథలు ఆడుతూ పాడుతూ వినోదం కలిగించటం ఒకగొప్ప హరికథా భాగవతార్. నెలరోజులు, రోజూ రాత్రులందు భారతకథ ఆడిపాడి రక్తికట్టించాడు అదేనాటకాలకి నాంది చాలానాటక కంపెనీలు వెలిశాయి వాటిలో సురభి కంపెనీ ఒకటి, మొదట్లో ఒకడే అన్నీ చెప్తూ గానం చేసేవాడు గుడారంవేసి వేదిక కట్టి పాత్రలకు వేషాలేసి వేదిక మీద కూచోబెట్టేవాడు, యెవరి పాత్రగానం చేయబడుతుందో వారు లేచేవారంతే పాటా రాదు, అభినయించట మూరాదు. డైలాగులు పలకటమూరావు వేషాలు బాగుండేవి ఆకంపెనీవారి దగ్గరకి ఒకపండితుడు పాటలు పాడుతూ. మాటలాడుతూవచ్చి రంజింపజేసి వాళ్ళ నాయకుడిచ్చింది పుచ్చుకుని వెళ్ళిపోయే వాడు కంపెనీ నడుపుతున్నాయన పేరు గోవిందరావు ఆయనో నాడు పండితుని పోనీయక అడిగాడు.

చాలావచ్చే మీకు అలాతిరిగేబదులు మాదగ్గరేవుండండి పాటలూ మాటలు రాసి విడి విడిగా ఒక్కొక్క పాత్రకే నేర్పండి, పాడట డైలాగులు పలకటం తర్ఫీదివ్వండి నాటకం చక్కగా ఆడదాము తెరలు చిత్రింపించాను మనుషులున్నారు సాయపడటానికి అన్నీ ఒక్కడినే పాడలేనని చెప్పలేక శ్రమగావున్నది రామాయణం కాక, పురాణగాథలు భక్తచరిత్రములు, నాటకాలు వేయిద్దాము వాయిద్యాలున్నాయి వాయిద్యగాళ్ళున్నారు మీపాండిత్యాన్ని ఉపయోగించుకుందాము అని సజెస్ట్‌చేస్తే పండితుడు ఒప్పుకున్నాడు, [[*]]

బహుపాత్రలున్న నాటకాలు ప్రజాదరణ పొందాయి ఇన్ని జరిగినా యేకపాత్రాభినయానికి గౌరవంపోలేదు. అందులో పేరుపొందినవారూ ఆరితేరిన వారూవున్నారు,

సత్యవాణి అటువంటి కళాకారిణిగా గుర్తింపు పొందింది,

ప్రదర్శనలివ్వసాగింది చిన్ననాడే యెలిమెంటరీ స్కూల్లోనే ప్రదర్శన మొదలైంది హైస్కూల్. కాలేజి యూనివర్సిటీ ప్రశంసాపత్రాలూ, బహుమానాలు తెచ్చుకున్నది.

నేడు లైసెన్స్ క్లబ్బువారు ప్రోగ్రామివ్వమని అడిగారు రిపబ్లిక్‌డేనాడు పెట్టారు ప్రోగ్రామ్ ఒక్కగంటే.

సత్యవాణి ఒకమేకప్‌మాన్ని నిపుణుని యేర్పాటుచేసుకున్నది ప్రోగ్రామున్ననాడు అతను వెంటవస్తాడు.

యెటువంటి పాత్ర అభినయించాలి? పౌరాణికమా, చారిత్రికమా సాంఘికమా, హాస్యపాత్రా, హంతకియా, భక్తురాలా అని అడుగుతుంది ప్రోగ్రామివ్వమన్న వారిని.

అబ్బా! అన్ని చూపించగలరూ? అని ఆశ్చర్యపోయింది క్లబ్ సెక్రెటరీ.

అన్నీ ఒక్కప్రోగ్రామ్‌లో చూపరు. ఒక్కటే ఐటమ్ ఆపాత్రయెటువంటిది కావాలి? స్త్రీపాత్రే చెప్పాలి అన్నాను.

సెక్రెటరీ నవ్వింది బాగా తెలిసింది మీరు అత్తగారి పాత్ర అభినయించాలి తగినంత టైమిచ్చామనుకుంటాను ఇప్పుడుపొద్దున పదకొండుగంటలైంది. ప్రోగ్రామ్ రాత్రికి యెనిమిదన్నరకి తొమ్మిదిన్నరకైపోవాలి తర్వాతడిన్నరున్నది

మిమ్మల్ని తీసికెళ్లానికి నేనూ మరోయిద్దరు మెంబర్లూ వస్తాము నేనే డ్రైవ్‌స్తాను థాంక్యూ, అసలుఉంది సెక్రెటరీ అడిగెస్టహౌస్.

దాంక్యూ అని సత్యవాణి లేచింది.

తెరమీద మధ్యతరగతి అత్తగారు అనే అక్షరాలు మెరిసి మాయ మైనాయి తెరలు విడిపోయాయి.

కళాకారిణి వయసుమళ్లిన ముత్తైదువ అత్తగారిలాగా కనిపిస్తూ భారంగా నడుస్తూ నడ్డివచెయ్యి పెట్టుకు యిటూఅటూ నడుస్తూ స్టేజీమీద నిండుగా హుందాగా కనిపించింది చిన్న చిన్న డైలాగులు పలుకుతూ అత్తగారి స్వభావాన్ని చూపుతుండగా పావుగంటకి, ప్రేక్షకులలో కొద్దిమంది లేచి హాలు విడిచి వెళ్లారు అరగంట అయ్యేప్పటికి మరి కొంతమంది గొణుగుతూ, తలవిదిలిస్తూ మూతి తిప్పుతూ వెళ్ళిపోయారు అది కారెక్టర్ పాత్రే స్వార్థం, మూర్ఖత్వం విరాళింపు, వెక్కిరింతా కోడల్ని చిన్నచూపు చూడటం తన అధిక్యతా చూపిస్తూ డైలాగ్సు పలుకుతుంటే యెదురుగా కోడలున్నట్టే వున్నది సభికులు నవ్వుతున్నారు. మరోపావుగంటకి కోడలు అత్తగారి చేతినుండి జారిపోయి వేరుగాపుండి, వ్యక్తిత్వం తెచ్చుకుంటున్నది ఫేమస్ అవుతున్నది ఆమె పిల్లలు పెద్దవుద్యోగాలు చేయబోయే చదువులు చదువుతున్నారు,

అత్తగారు గుంజుకున్నాది రుంజుకున్నది కొడుకు అందగానే, చిన్నపిల్లలు ఆటబొమ్మ, మిఠాయిపొట్లం కొనివ్వమని అడిగినట్లు తప్పించుకుపోయిన కోడలిని తనకుస్వాధీనం చేయమనీ, వేరుబడేవీలులేదనీ ఒత్తిడితెస్తూ. బారాయు మానాలంటి చేతులు తిప్పుతూ అన్నది,

అదేమిట్రా గోపాల్! యేదో అన్నానే అనుకో అనే అధికారము నాకున్నది, యేమితెచ్చిందిటా పుట్టింటినించీ దాని వాళ్లుదాన్నెలా అదుకున్నారూ! అన్నీ మనమేచేశాము అయినా యిది నాయిల్లు అనుకోక, విడిపోవాలనే చూసింది అదెలా? వీలులేదు నువ్వు వత్తాసివ్వద్దు నామోచేతి నీళ్లుతాగుతూ నాకాళ్ల దగ్గరపడి వుండాల్సిందే పిల్లలు పెళ్లిళ్లకెదగటం లేదూ? నాతదనంతరం, నానగలూ యిల్లూ పొలమూ, అధికారమూ దాని హస్తగతమౌతాయనన్నా చూసుకోదేం మనకెంత ప్రతిష్ఠవున్నదీ నాకోడలనిపించుకుంటేనే దానిజన్మతరిస్తుంది వేరింటి కాపరం పెడితే గెలుస్తుందా? నువ్వుదాన్ని తెచ్చి యీయింటోఖించి కదలకుండా కట్టుదిట్టం చేయాలి నావగలన్నీ వూరికేనే దానికి పెంపాలా?

కొడుకుగోపాల్ తల్లినేమీ అనలేదు, అనుకూలంగావున్నా కోడల్ని సాకు చేసి, నొప్పించి తోలేశాప్ అనలేదు, పిల్లిని గదిలో పెంచి. తలుపులు మూసికొడితే, పిల్లిగూడా యెదురు తిరిగి పీకుతుంది అనలేదు తల్లి తదనంతరమనేది కనుచూపు మేరలోలేదు అత్తగారుగా రూపమెత్తినతల్లి దృఢంగా ఆరోగ్యంగా వున్నది కనీసం మరో అర్ధశతాబ్దం చూడగలదు కళ్లూ వళ్లూబావున్నాయి అరుగుదలబావున్నది నోరు పారేసుకోగలదు

శివాజీని మోసగించబోయిన అఫ్జుల్‌ఖాన్‌లాగా అయింది అత్తగారిపని ఇదంతా అభినయమూ, డైలాగులూ స్వగతాలూ వల్ల తెలిసిపోయింది అంతబాగా అభినయించింది ఏకపాత్ర తెరలు మూసుకున్నాయి. అంతాచప్పట్లుకొట్టారు.

కళాకారిణి మేకప్ తీసేసి సాధారణస్త్రీలాగా నిలబడి వున్నది, వేదికమీద మైక్ అమర్చారు క్లబ్ సెక్రెటరీ వచ్చి మైక్ ముందు నిలబడి, ప్రశంసాపత్రం చదివింది నాలుగు మాటలు స్వయంగా చెప్తున్నది ప్రేక్షకులలోనించి ఒక అత్తగారు. యెనిమిదోపడిలో వున్నామె మెల్లిగా మెట్లెక్కి వేదిక మీదకివచ్చింది.

నన్ను రెండుమాటలడనీ అమ్మాయ్ నువ్వడ్డంలే అన్నది సెక్రెటరీ నవ్వుతూ వెనక్కిపోయింది.

అత్తగారు కళాకారిణిని అడిగింది.

అత్తగారి పాత్రే యెందుకభినయించావు.

ఆపాత్రే చూపమన్నారు చూపాను చాయిస్‌నాకిస్తే భక్తురాళ్ళ అభినయించేదాన్ని అన్నది కళాకారిణి.

కోడలెటువంటి కొరకరానికొయ్యో యెంతగడుగ్గాయో, నువ్వెవర్నీ గమనించలేదా? అది అభినయించలేదేం? అని నిగ్గదీసిందత్తగారు.

నేను చెప్పింది మీరు వినిపించుకోలేదు నాకిష్టమైన పాత్రయేదైనా అభినయించచ్చు అని వదిలేస్తే బాగుండేది. మీ ముఖం జేవురిస్తున్నది మీకు రక్తపోటు ఉందేమో ఉద్రేకపడినట్టున్నారు మీరు చూసిందీ నటన అని తెలుసుకోండి అన్నది శాంతంగా.

నటనకాదది ఇంతమందిలో నన్నురట్టు చేయాలని తీర్మానించుకొచ్చి నా తత్వం చూపావు నువ్వు నా చేయిజారిపోయి

వేరుబడిన సత్యవాణివే నిన్నివాళచంపేస్తా ఇంక నీ ఆటలు సాగవు, అనిగొంతు పట్టుకుద్న దత్తగారు కళాకారిణి విడిపించు కోవాలని చూస్తున్నాది,

సెక్రెటరీ, ప్రేక్షకులు వచ్చి వేదికమీద వున్న అత్తగారి చేతులు లాగి మనిషిని విడదీసి వకావక నవ్వారు.

ఇది వినోదకార్యక్రమం అత్తగారూ! అంతసహజంగా నటిస్తే అది మీసైకాలజీ అనుకున్నారు. మెచ్చి కళాకారిణిని అభినందించాల్సింది పోయి, యిదేంపనీ?

అత్తగారు ఆయాసపడుతూ వూగుతున్నది. విడిపించు కోవాలని చూస్తున్నది,

మీరంతా కుట్రవన్ని, నాయింటి గుట్టు, దానికి వివ రంగా చెప్పి ఆడమన్నారు, ఆడిచూపించింది యెంత అవ మానం యివాళ యెల్లాచూస్తున్నాదో గుడ్లగూబలాగా అది నా కోడలు సత్యవాణే. లేకపోతే అన్ని వివరాలుచూపగలదా? అని మరింతగా ఆవేశం పెంచుకున్నదత్తగారు రక్తపోటు హెచ్చి సర్వస్ బ్రేక్‌డౌన్‌లాగా వచ్చి, పార్షల్ పెరాలిసిస్ వచ్చి కూలబడి ఒరిగిపోయింది అత్తగారు.

సెక్రటరీ ఫోన్‌చేసి డాక్టర్ని పిలిపించింది డాక్టరమ్మ వచ్చింది. చెప్పేది వింటూ, అత్తగార్ని తిన్నగా వెల్లికిలా పడుకోబెట్టి ఓ ఇంజెక్షనిచ్చి ఆవేశం తగ్గించింది.

డాక్టరమ్మా! నన్నవమానించాలనే, నన్ను ఆహ్వానించి పనిగట్టుకు వచ్చి నన్ను కార్లో తెచ్చారు, అది చూపినంతత

అహంకారం. తెలివితక్కువా మూర్ఖత్వం, స్వార్థం ఉన్నా యంటారానాకు అనడిగింది బేలలాగా.

కళాకారులు మనుషులను బాగా పరిశీలనచేసే అభినయించటంలో నిష్ణాత సంపాయించి నిజమనిపిస్తారు మేడమ్. సాహిత్యమూ అంతే. నిజంగా అలా జరిగిందా అనిపిస్తుంది చదివితే. పదైంది. మెంబర్సు విందు చేసుకోవద్దూ మనం పోవాలి అంబులెన్సు వచ్చింది స్ట్రెచర్ తెస్తున్నారు లేవకండి, అన్నది డాక్టరమ్మ.

పదిమంది సభ్యురాండ్రు సాయం పట్టి అత్తగార్ని అంబులెన్సులో వుంచారు. అంబులెన్సు కదిలిపోయింది.